యథేచ్ఛగా మట్టి అక్రమ తవ్వకాలు

మైనింగ్ బిల్లు ఉంటే ఎంతటి మట్టినైనా దోచుకోవచ్చా?

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలో అక్రమంగా మట్టి తరలించటం ఇటీవల కాలంలో ఎక్కువగా జరుగుతోంది. అధికారులు 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తున్నారని, మైనింగ్ బిల్లు ఉంటే ఎంతటి మట్టినైనా దోచుకోవచ్చనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లంక భూముల రైతులు నష్టపోవడంతో మట్టి ద్వారా వచ్చే ఆదాయం ఎవరి జేబులకు ఇంధనంగా మారుతున్నాయో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మండలంలోని మూలస్థాన అగ్రహారం, చొప్పెల్ల లంక భూముల్లో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఆరు వాహనాలను ఆలమూరు పోలీసులు సీజ్ చేశారు. స్థానిక ఎస్ఐ శ్రీను నాయక్ కథనం ప్రకారం..లంక భూముల్లో అక్రమంగా మట్టి త్రవ్వకాలు జరిపి రవాణా చేస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో రెండు లారీలు, నాలుగు ట్రాక్టర్లు మట్టిని తరలిస్తూ పట్టుబడ్డాయి. వీటికి ఏవిధమైన మైనింగ్ బిల్లులు లేకపోవడంతో తదుపరి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఐ శీను నాయక్ స్థానిక తహసీల్దార్ గోపాలకృష్ణకు సిఫారసు చేశారు. దీంతో వాహనాలను విడుదల చేయాలని కోరుతూ మట్టి మాఫియా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. సీజ్ చేసిన వాహనాలను రావులపాలెం సీఐ ఎం.రామ్‌కుమార్ పరిశీలించారు.

వలంటీర్లకు వందనం

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మల్లిడి కనికిరెడ్డి గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ పాల్గొన్నారు. వాలంటీర్లు ప్రజల కోసం పనిచేసిన తీరు ఆదర్శనీయం, అభినందనీయం అని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను నేరుగా ఇంటికి తీసుకొచ్చి, చేదుడోగా నిలిచిన వాలంటీర్ల సేవలను గుర్తించాలన్నారు. నియోజకవర్గంలో మొత్తం 1705 మంది వాలంటీర్లకు సేవామిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డుల రూపంలో 2 కోట్ల 65 లక్షల 25 వేల రూపాయలు అందించారన్నారు. వలంటీర్లకు శాలువాలు కప్పి, సర్టిఫికెట్స్ ఇచ్చి ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి వారిని అభినందించారు.

పార్టీ గెలుపు బాధ్యత మీదే

విశాలాంధ్ర - జగ్గంపేట : పార్టీ గెలుపును బాధ్యతగా తీసుకోవాలని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట నరసింహం సేవాదళ్ కార్యకర్తలకు సూచించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ సేవాదళ్ కార్యకర్తల సమావేశం శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ పార్టీకి ముఖ్యులు సేవాదళ్ సభ్యులని, పార్టీ పట్ల విధేయతతో పని చేస్తారని మిమ్మల్ని సీఎం జగన్ నియమించారని తెలిపారు. క్రమశిక్షణతో ఉండేదే సేవాదళ్ విభాగం అని, ఈ విభాగంలో ఉన్న మీరు పార్టీ మరోసారి గెలిచేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం నరసింహంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి ఎంపిపి చలగళ్ల దొరబాబు, ఎంపిటిసిలు మద్దిపట్ల రామకృష్ణ, నంగన శివ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

29 లోపు రిజిష్ట్రేషన్ రెన్యూవల్ చెయ్యండి

విశాలాంధ్ర - అమలాపురం : ఈనెల 29వ తేదీ లోపుగా వ్యాపార సంస్థలకు రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించాలని కార్మిక శాఖ సహాయ కమిషనర్ టి.నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోనసీమ జిల్లాలోని వివిధ దుకాణాలు, వాణిజ్య, వ్యాపార, భవన, ఇతర నిర్మాణ సంస్థలు, ఒప్పంద కార్మికులు, అంతరాష్ట్ర వలస కార్మికులను వినియోగించే సంస్థలకు ఈ నెల 29వ తేదీ లోపుగా కార్మిక చట్టాల క్రింద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కార్మిక శాఖ, సహాయ కార్మిక కమీషనర్, తెలిపారు. ఇప్పటికే నమోదు అయిన సంస్థలకు రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయించు కోవాలని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ చట్టం-2015 క్రింద వివిధ దుకాణాలు, సంస్థలు ఒకే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, లైసెన్స్ పొందే వెసులుబాటు ఉందన్నారు. నిర్ణీత గడువులోగా రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె ఆ ప్రకటనలో హెచ్చరించారు.

ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి జన నీరాజనాలు



విశాలాంధ్ర - రావులపాలెం : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామాల రూపురేఖలు సమూలంగా మారుతున్నాయి అనడానికి గోపాలపురం గ్రామం ఒక చక్కని ఉదాహరణ అని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శుక్రవారం గోపాలపురం గ్రామంలో చిర్ల పర్యటిస్తూ పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పుట్టిన గ్రామానికి, అక్కున చేర్చుకుంటున్న నియోజకవర్గ ప్రజలకు ఎంత చేసినా తక్కువే అన్నారు. సుమారు 2900 కోట్ల రూపాయలు నియోజకవర్గానికి వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందించామని, ఇంకా చేయవలసిన పనులు చాలా ఉన్నాయని అవి కూడా చేసి చూపిస్తామని తెలియచేశారు. గోపాలపురం గ్రామంలో సిద్ధార్థ నగర్‌లో చిర్ల కుటుంబం ఇచ్చిన స్థలంలో చిర్ల జగ్గిరెడ్డి చొరవతో అవంతి సీ ఫుడ్స్ వారి ఆర్థిక సహకారం 60 లక్షల రూపాయలతో నిర్మించిన పాఠశాల భవనాన్ని ఎండి అల్లూరి ఇంద్రకుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం హైవే నుండి లాకు వరకూ ఆర్ అండ్ బి నిధులు 9 కోట్లతో నిర్మించిన సీసీ డబల్ లైన్ రోడ్డు మరియు డివైడర్, రిటైనింగ్ వాల్ పనులను, జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా 2 కోట్ల 36 లక్షల రూపాయలతో నిర్మించిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్, ఇంటింటికీ కుళాయి పనులను ప్రారంభించారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - కరప : స్థానిక ఎంపీడీవో కార్యాలయం పక్కనుండి పారిశుద్ధ్య కార్మికుల కుటుంబ నివాస ప్రాంతాలు, రైతులు పొలాలకు వెళ్లే పుంతరోడ్డు కలుపుతూ మేడిశెట్టి చంద్రరావు ఇంటి వరకు పది లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం అన్నవరం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చాగంటి సూరిబాబు ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ మాజీ మంత్రి, కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు రూ. 10 లక్షల నిధులు మంజూరు చేసి పారిశుద్ధ్య కార్మికుల కాలనీ అనుసంధానం చేస్తూ, ఇటు రైతులకు అటు బాటసారులకు, వివిధ పనులపై ఆయా కార్యాలయాలకు వచ్చే ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా సీసీ రోడ్డు నిర్మించడం పట్ల స్థానిక ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు నక్క వీరభద్రరావు, గొర్రెలు వెంకన్న, కాకినాడ ఈశ్వరరావు, నెడ్ క్యాఫ్ డైరెక్టర్ సాదె విజయలక్ష్మి వీరరాఘవులు, చాగంటి వెంకట్రావు, తుమ్మలపల్లి తాతాజీ, మేడిశెట్టి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు



విశాలాంధ్ర - రాజోలు : రాజోలు మండలంలోని పొదలాడ గ్రామంలో ఉన్న శాంతినికేతన్ స్కూల్‌లో 0-10 సంవత్స రాల్లోపు చిన్నపిల్లలకు చెవి, ముక్కు, గొంతు వైద్యురాలు డాక్టర్ రక్ష, కంటి వైద్యనిపుణులు బి. ప్రకాష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు తగిన సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బి.నాగరాజు, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలి

విశాలాంధ్ర - అమలాపురం : రైతు పంటలకు మద్దతు ధర చట్టం చేసేంతవరకు పోరాడతామని పలువురు నేతలు హెచ్చరించారు. ఢిల్లీ సరిహద్దుల్లో మద్దతు ధర చట్టం చేయమని, రెండేళ్ల క్రితం సంవత్సరం మూడు మాసాల రైతుల ఉద్యమానికి మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పోరాటం సందర్భంగా చనిపోయిన వందలాది మంది రైతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ అమలాపురం గడియారం స్తంభం సెంటర్లో రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రెండవ దఫా రైతాంగం మొదలుపెట్టిన ఉద్యమం పై హర్యానా బిజెపి ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరిపించడం వల్ల 23 ఏళ్ల యువరైతు శుభ కిరణ్ సింగ్ మృతి చెందిన ఘటనపై బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతూ ఏపి రైతుసంఘం, ఏఐకెఎస్ ఎఐటియూసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎఐటియూసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కెయస్ బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మకాయల శ్రీనివాసరావు, మండల కార్యదర్శిలు కామిశెట్టి నాగబాబు, మోకా శ్రీనివాసరావు, కాళ్ళ భీమరాజులు. ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన తాతా రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంపట్ల వరుణబాబు జిల్లా ఉపాధ్యక్షుడు జంపన ప్రసాదరావు, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల బాబి, కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుడిపూడి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లి బుజ్జిబాబు, ఆంధ్ర ఆటో వాలా యూనియన్ నాయకులు చాట్ల సత్యనారాయణ, అయితా బత్తుల సుబ్బారావు, సవరపు సత్యనారా యణ మాట్లాడుతూ కరోనా సమయంలో రైతుల భూములను, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పుతూ మోడీ తీసుకొచ్చి 3 నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త రైతాంగం చేసిన 13 నెలలుగా చేసిన వీరోచిత పోరాటాల సందర్భంగా మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు రైతాంగానికి క్షమాపణలు చెబుతూ కేంద్ర మంత్రి మండలి ఇచ్చిన లిఖిత పూర్వక హామీలను మూడేళ్లు గడుస్తున్నా అమలు చేయని కారణంగా రైతాంగం తిరిగి రెండవదఫా పోరాటాలకు దిగాల్సిన పరిస్థితులకు మోడీ ప్రభుత్వమే కారణమని విమర్శిం చారు. రానున్న రోజుల్లో కలిసి వచ్చే రాజకీయ పార్టీలను ఇతర ప్రజా సంఘాలను కలుపు కొని భవిష్యత్తు ప్రణాళికను ప్రకటిస్తామని సంయుక్త కిసాన్ మోర్చ-కార్మిక సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్, కోనసీమ అభివృద్ధి మండలి చైర్మన్ కెయస్ బాబు తెలిపారు.

కాకినాడలో : ఢిల్లీ సరిహద్దుల్లో మద్దతు ధర చట్టం చేయమని, రెండేళ్ల క్రితం రైతులకు క్షమాపణలు చెపుతూ మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పోరాటం సందర్భంగా చనిపోయిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ రైతు, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కన్వీనర్ రాజశేఖర్, ఐఎన్‌టియుసి ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్ళూరి రాజు, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లు రాజబాబు, సామాజిక కార్యకర్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ, కరోనా సమయంలో రైతుల భూములను, వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పుతూ మోడీ తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త రైతాంగం చేసిన 15 నెలలు చేసిన పోరాటాల సందర్భంగా మోడీ ప్రభుత్వం దేశ రైతాంగానికి క్షమాపణలు చెబుతూ ఇచ్చిన హామీలు మూడేళ్లు గడుస్తున్నా అమలు చేయలేదన్నారు. దేశ ప్రజ లందరూ అన్నం పెట్టే రైతాంగానికి మద్దతుగా నిలిచి మోడీ ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తుక శ్రీను, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, రూరల్ కన్వీనర్ టి రాజా, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే సింహాచలం, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, రిటైర్డ్ పెంక్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్తిరాజు, రాష్ట్ర కోశాధికారి సత్యన్నారాయణ రాజు, కాంగ్రెస్ యూత్ మహిళా నాయకురాలు బొజ్జా ఐశ్వర్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరపు అప్పలరాజు, కాకినాడ బ్యాంక్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ జిల్లా నాయకులు కే ఆదినారాయణమూర్తి, పెద్దిరెడ్ల సత్యనారాయణ, సాఖా రామకృష్ణ, పిఎస్ నారాయణ, బంగారు రాజేష్, ఏఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు రాయుడు మోజెస్, ఏఐసిసిటియు జిల్లా నాయకులు నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

బంధపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బంధపురం గ్రామ హెల్త్ ఎల్ నెస్ సెంటర్‌లో శుక్రవారం నాడు ఆరోగ్య సురక్ష ఫేజ్ టూ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. ప్రమీల, డాక్టర్ హారిక,డాక్టర్ సంజీవ్ కుమార్ వైద్య సేవలు అందించారు. ఈ క్యాంపులో ఈసీజీ, రక్త పరీక్షలు, కళ్ళు పరీక్షలు, గుండె సంబంధించి వ్యాధులను పరిశీలించారు. కళ్ళు పరీక్షలు నిర్వహించి రోగులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ క్యాంపులో 4 06 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాట్రగంట పరమేశ్వరరావు, ఎంపిటిసి సొంటి కాశీ విశ్వనాథం, హెల్త్ సూపర్వైజర్ ఎల్ హెచ్ పి లు హెల్త్ అసిస్టెంట్లు, సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

విశాలాంధ్ర-దేవరపల్లి: క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని చిన్నాయగూడెం గ్రామ సర్పంచ్ డి. జ్యోతిరాణి, సొసైటీ అధ్యక్షులు గడ జగదీష్ అన్నారు. దేవరపల్లి మండలం చిన్నాయగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో సపక్ తక్రా జిల్లాస్థాయి ఎంపికలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు గడ జగదీష్ క్రీడాకారులకు 25 జతలు క్రీడా దుస్తులను అందజేశారు. ఎస్ జి ఎఫ్ గేమ్స్ ఢిల్లీలో ఇటీవల ఆడిన విద్యార్థి మాధురిశ్రీని అభినందించారు సబ్ జూనియర్ విభాగం నుంచి పాత దుర్గా మాధురి శ్రీ బాలుర విభాగంలో అభి లను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. జూనియర్ భాగంలో మానస జిల్లా జట్టుకు ఎంపికైంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి. జ్యోతి రాణి, సొసైటీ అధ్యక్షులు గడ జగదీష్, స్కూల్ హెచ్ఎం నల్ల ఎప్సిబా, అసోసియేషన్ కార్యదర్శి గోపీనాథ్, పిడి అల్లా బక్షి, పీఈటీలు శ్రీనివాస్, సతీష్ గ్రామస్తులు తదితరులు పాల్గొని అభినందించారు.

ఉచిత విద్యకు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - సీతానగరం: ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 2024-25గాను నమోదు చేసుకోవాలని ఎంఈఓ స్వామి నాయక్ అన్నారు. ఈ సందర్భంగా స్వామి నాయక్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత, నిర్బంధ విద్య హక్కు అమలు చేసేలా వెనుకబడిన వర్గాలు, షెడ్యూల్ కాస్ట్, వికలాంగుల పిల్లల తలిదండ్రులు 1వ తరగతి ప్రవేశాల కొరకు ఫిబ్రవరి 23 నుండి మార్చి 14 వరకు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని అన్నారు.

10వ తరగతి పరీక్షల నిర్వహణకు చర్యలు

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో విద్యుత్ అంతరాయం ఇబ్బందుల దృష్ట్యా ఎఫ్ఎ-4 ప్రశ్న పత్రాలను వాట్సాప్‌లో రెండు గంటల ముందు పంపించాలని, 2021-22, 2022-23 ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ కొరకు హైస్కూల్ ప్రధానోపాధ్యా యులకు మరియు సీనియర్ ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు కొరకు ప్రొసీడింగ్ ఇప్పించాలని, ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని ఎస్‌టియు నేతలు కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ విద్యా సంవత్సరంలో జరగబోవు 10వ తరగతి పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీల నుంచి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు గర్భిణీలకు మినహాయింపు నివ్వాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో జరగబోవు ఎస్ఎస్‌సి పరీక్షలలో మెడికల్ లీవ్‌లో ఉన్న వికలాంగ బదిరి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి యు.శ్రీను, రాష్ట్ర కౌన్సిలర్ డివిఎస్ రాజు, ఎస్‌టియు భవన్ సెక్రెటరీ పి రామకృష్ణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జి. రామ్ తేజ, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు ఎం. లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహణకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - పెద్దాపురం : సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బందికి ఇచ్చే శిక్షణా తరగతులు ఎంతగానో దోహదపడతాయని పెద్దాపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ జేవిఎస్ రామారావు అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనే సెక్టోరియల్, పోలీస్ అధికారులకు రెండు రోజుల పాటు నిర్వహించే శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ. రామారావు మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లతాకుమారి, డిఎల్పిఓ బాలామణి, సీఐ రవికుమార్, ఎస్ఐ వి. సురేష్, సీడీపీఓ ఉషా మున్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకంగా కల్వర్టు...రాకపోకలు బంద్

విశాలాంధ్ర - కరప : స్థానిక కరప గ్రామంలో సీతమ్మ పేట, పల్లపు వీధి, నక్కా వారి పేట, మత్స్యకారకాలనీలకు వెళ్లే ప్రధాన రహదారి నాసిరకంగా నిర్మించిన కల్వర్టుపై దిమ్మలు కూలిపోవడంతో ఆ ప్రాంతాలకు వెళ్లే స్కూల్ ఆటోలు, స్కూల్ బస్సులు, ప్రయాణికుల వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారుల అవినీతికి అద్దాగా నాసిరకంగా వేసిన డ్రైనేజీ కల్వర్టు నిదర్శనంగా నిలుస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. పెద్ద వాహనాలు, స్కూల్ బస్సులు, నిత్యం రద్దీగా వెళ్లే ఈ రహదారికి ఐరన్ మెస్‌తో కల్వర్టు నిర్మించవలసి ఉన్నప్పటికీ అధికారులు మామూళ్లు తీసుకుని కాంట్రాక్టర్కు అనుకూలంగా పనిచేసారని దీంతో ఈ సమస్య ఉత్పన్నం అవుతుందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. జిల్లా అధికారులు స్పందించి దృఢమైన కల్వర్టు నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

25న గ్రూప్ -2 వ్రాత పరీక్షలు

DISTRICT COLLECTORATE
EAST GODAVARI DISTRICT
RAJAMAHE VARAM

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ నెం.11/2023 ద్వారా నోటిఫై చేయబడిన గ్రూప్ -2 పోస్టుల కోసం వ్రాత పరీక్షలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈనెల 25వతేదీ ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు తెలియ చేశారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లాలో 53 పరీక్ష కేంద్రములలో 18501 మంది పరీక్ష కు హాజరు కానున్నారు. సదరు పరీక్ష నిర్వహణకు 53 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 53 మంది మండల స్థాయి అధికారులను లైజన్ ఆఫీసర్లుగా, 18 మంది జిల్లా అధికారులను రూట్ ఆఫీసర్లుగా నియమించారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించడానికి పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

రాజ్యమేలుతున్న ఇసుక మాఫియా



విశాలాంధ్ర -దేవరపల్లి : రాష్ట్రంలో ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని గోపాలపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మద్దిపాడు వెంకటరాజు పేర్కొన్నారు. దేవరపల్లి మండలం దుద్దుకూరులో శుక్రవారం సూపర్ సిక్స్ శంఖారావం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటింటా వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో ఇసుక మాఫియాను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అసలు, వడ్డీతో సహా వసూలు చేస్తామని అన్నారు, ఇటీవల టిడిపి నాయకుల పైన మీడియా పైన వైసీపీ నేతలు భౌతిక దాడులకు దిగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి దుద్దుకూరు అధ్యక్షుడు కంటిపూడి సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షుడు ఆంద్రు అనిల్, దేశం నేతలు గన్నమని హరికృష్ణ, ఉప్పులూరి రాంబాబు, కరుటూరి శ్రీరామ్మూర్తి, నందిన గిరిబాబు, కొయ్యలమూడి తాతారావు, కాకర్ల బాబ్జి, కాకర్ల సుజన పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆధునిక వైద్యసేవలు అందించడంలో జిఎస్ఎల్ ప్రథమం

విశాలాంధ్ర - రాజానగరం : మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు ఆధునీకరణ చెందుతూ ఆధునిక వైద్యసేవలు అందించడంలో తమ ఆసుపత్రి ప్రథమ స్థానంలో నిలుస్తుందని అనడంలో ఎటువంటి సందేహం లేదని జిఎస్ఎల్ వైద్య కళాశాల, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టివిఎస్పి మూర్తి అన్నారు. మండలంలోని జాతీయ రహదారికి అనుకొని ఉన్న జిఎస్ఎల్ హాస్పటల్ నందు జీఎస్ఎల్ అనుసరిస్తున్న నూతన వైద్య సేవలు అనే అంశంపై శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ రహదార్ల పై జరిగే రోడ్డు ప్రమాదాలు,పురుగులు మందు సేవించిన వ్యక్తులకు, గుండె,తదితర అత్యవసర పరిస్థితుల్లో తమ ఆసుపత్రి కి వచ్చే క్షతగాత్రులకు,రోగులకు అత్యవసరమైన ఆధునీకరణకు చెందిన పరిక రాలతో వైద్య సేవలు అందించి సురక్షితంగా వారిని ఇంటికి పంపించే విధంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. కొవిడ్ సమయంలో తమ ఆసుపత్రి వైద్యులు అందించిన సేవలను,ఆనాటి హృదయ విదారక ఘటనలు గుర్తుచేసు కున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రతినిధి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

గ్రూప్ 2 పరీక్షా కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర - తాళ్ళపూడి : 25వ తేదీ ఆదివారం జరగనున్న గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను తహసిల్దార్ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దారు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ కేంద్రంలో 220 నుండి 260 మంది పరీక్ష రాయనున్నారని, మొత్తం మూడు పరీక్షా కేంద్రాలు తాళ్లపూడి మండలానికి కేటాయించారన్నారు. పరీక్షా కేంద్రాలలో మంచి నీరు, వెలుతురు, ప్రత్యేక హెల్ప్ డెస్క్, పరీక్ష రాసేవారి మొబైల్ ఫోన్ లను భద్రపరిచే రూం సక్రమంగా ఉండాలన్నారు. 5 అడుగులు పైన ఉన్న బెంచీకు ఇద్దరు చొప్పున కూర్చో బెట్టాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.తహసిల్దార్ వెంట ఏ.యస్. ఓ జోడాల వెంకటేశ్వర రావు, కరిబండి సుబ్బారావు మెమోరియల్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ త్రినాథ స్వామి, మాధవరావు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టీచర్స్ పాల్గొన్నారు.

జిల్లాలో 86 జగనన్న పాల సేకరణ కేంద్రాలు

కలెక్టర్ మాధవీలత

విశాలాంధ్ర-కొవ్వూరు : జిల్లాలో అమూల్ పాల సేకరణ కేంద్రాలు ద్వారా పాడి రైతుల నుంచి పాల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం కొవ్వూరు మండలం నందమూరు గ్రామం లో జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఏస్ జి టి సత్య గోవింద్, ఇతర అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక కంబాలపాలెం దళితపేటకు చెందిన విద్యార్థిని (18) ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ మేరకు తల్లి, కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యార్థిని పురుగుల మందు సేవించి అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో స్థానికులు ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రి తరలించారు. దీంతో వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం కాకినాడ తరలించారు. యువతి తన తల్లికి రాసిన సూసైడ్ లెటర్‌లో తాను, వినోద్ మిస్రా నగర్‌కు చెందిన రవి ప్రేమించుకున్నామని, బుధవారం రవికుమార్ ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్ళగా అతని కుటుంబ సభ్యులు, తనను నానా దుర్భాషలాడారని, మీ బ్రతుకులు ఎందుకు, బజార్ మనుషులు, నువ్వు నీ కుటుంబ సభ్యులు ఎందులోనైనా పడి చావండని ఇష్టానుసారంగా మాట్లాడారని, దీంతో మనస్థాపంచెంది ఆత్మహత్యకు పాల్పడుతున్నానని తన చావుకు రవి, అతని కుటుంబ సభ్యులు కారణమని పేర్కొంది.

పాస్ పోర్ట్ పడిపోయినది

ముమ్మిడివరం మండలం గేదెల్లంక గ్రామనికి చెందిన
బొమ్మి దుర్గాదేవి. W/0 శ్రీనివాసా రావు కు చెందిన
ఒరిజినల్ పాస్ పోర్ట్ నెంబర్ K 3408644 పడిపోయినది
ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్ నందు జిరాక్స్ తీయించుకుని
బైక్ పై ఇంటికి తిరిగివెల్తుండగా మధ్య మార్గంలో పడిపోయినది
కావునా ఎవరికైన దోరుకునచో ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

అడ్రస్:
బొమ్మిదుర్గాదేవి W/0, శ్రీనివాసా రావు
దోర్ నెంబర్ : 2-67/1 , గేదెల్లంక గ్రామం
ముమ్మిడివరం మండలం , డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

OMKARA ఓంకార ఎసెట్స్ రీకనస్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
ASSETS RECONSTRUCTION PVT LTD
రిజిస్టర్డ్ ఆఫీసు : 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిర్పూర్-641607. ఫోన్ : 04212221144
కార్పొరేట్ ఆఫీస్: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరీ చౌక్, దాదర్ (వెస్ట్), ముంబై-400028. ఫోన్ : 022-26544000

[అనుబంధం-4-ఎ] [9(1)తో చదివే నిబంధన 8(6) చూడుము]
స్థిర ఆస్తి యొక్క ఇ-వేలం విక్రయం కొరకు బహిరంగ ప్రకటన
ఇ-వేలం తేదీ: మార్చి 29, 2024
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

ఇందుమూలంగా సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి క్రింద పేర్కొన్న రుణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)/తనఖాదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తి {(హామీగా పెట్టిన ఆస్తి(లు)/తనఖాపెట్టినది)} కంపెనీల చట్టం 1956 కింద ఏర్పాటు చేయబడి మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సెక్యూరిటైజేషన్ అండ్ ఎసెట్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ("సర్ఫేశీ చట్టం, 2002") సెక్షన్ 3 కింద ఎసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా నమోదు కాబడి సిఐఎన్: యు67100టిజెడ్ 2014పిటిసి020363 తో 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిర్పూర్-641607 వద్ద రిజిస్టర్డ్ ఆఫీసు మరియు కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరీ చౌక్, దాదర్ (వెస్ట్), ముంబై-400028 నందు కార్పొరేట్ ఆఫీసు కలిగియుండి ఓంకార పిఎస్ 26/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా **ఎం/ఎస్ ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రై.లి. లిమిటెడ్ (ఓఏఆర్‌పిఎల్)** కు అధీనం చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ ఎసెట్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 కింద 30-09-2021 నాటి అప్పగించిన ఒప్పందం ప్రకారం పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్., (పిహెచ్‌ఎఫ్ఎల్) (పూర్వం మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తెలిసినది) నుండి రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) యొక్క అంతర్లీన సెక్యూరిటీలతో పాటు మొత్తం బకాయిల యొక్క అన్ని హక్కులు, టైటిల్స్ &ఆసక్తిని పొందడమైనది.
ఇంకా, ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) నుండి ఈ కింద పేర్కొన్న విధంగా హామీ కలిగియున్న రుణదాతకు చెల్లించాల్సిన బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు హామీకలిగియున్న రుణదాత యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడిన హామీ కలిగియున్న ఆస్తి (లు) 'ఎక్కడ ఉన్నవి అలాగే', 'ఏముంటే అది' మరియు 'అక్కడ ఉన్నది ఏదైనా' ప్రాతిపదికపై విక్రయింపబడునని తెలియజేయడమైనది. రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఈఎండీ) మరియు ఇతర వివరాలు ఈ కింద పేర్కొనబడినవి:

రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు	మొత్తం బకాయిలు (రూ.లలో)	డిమాండ్ నోటీసు తేదీ	భౌతిక స్వాధీనత తేదీ
1. మీరా షేక్ (రుణగ్రహీత/ తనఖాదారు) 2. షేక్ షారోన్ (సహ-రుణగ్రహీత/ తనఖాదారు)	31-01-2024 నాటికిరూ.**53,56,533/-** (యాభై మూడు లక్షల యాభైఆరు వేల ఐదు వందల ముప్పైమూడు రూపాయలు మాత్రమే) 31-01-2024 నాటికి భవిష్యత్తు వడ్డీ మరియు పీనల్ ఇతర చార్జీలు **రూ.16,84,720/-**కలిసి మొత్తం బకాయిలు **రూ.36,71,813/-**	23-06-2021	11-01-2024
అస్తి వివరాలు		రిజర్వు ధర	ఇఎండి
అంధ్రప్రదేశ్-533105, తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి, రాజమహేంద్రవరం కార్పొరేషన్, లలితానగర్, 10వ వార్డు, టి.ఎస్ నం. 812, ప్లాట్ నం.91, ఉత్తరభాగం, డోర్ నం.23-17-25, శ్రీ గంగా భవానీ రెసిడెన్సీ, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నం.జి4, 800 చదరపు అడుగుల నివాసిత నిర్మిత ప్రదేశం.		రూ. 22,40,000/-	రూ. 2,40,000/-

తనిఖీ తేదీ మరియు సమయం	తేదీ: 12-03-2024, సమయం: మ.1:00 నుంచి సా.4:00
వేలం తేదీ మరియు సమయం	తేదీ: 29-03-2024, సమయం: మ.3:00 నుంచి సా.05:00
ఇఎండి&బిడ్ ఫారంసమర్పణకు చివరితేదీ	తేదీ: 28-03-2024, సమయం: సాయంత్రం 06:00 గం.వరకు
పెంపుదల విలువ	రూ. 50,000/-

విక్రయం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి **http://omkaraarc.com/auction.php** లో ఏర్పాటు చేసిన లింక్‌ను పరిశీలించగలరు.
1. ఇఎండిని డిపాజిట్ చేసిన కాబోరు బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ని సృష్టించడం, డేటాను అప్‌లోడ్, బిడ్‌ను సమర్పణ, ఇ-బిడ్డింగ్ ప్రక్రియ శిక్షణ మొదలైన వాటిలో సహాయం కొరకు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్"ని సంప్రదించవచ్చు. బిడి. హెల్ప్‌లైన్: **+91-7291981124/25/26**, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: **support@bankeauctions.com** లేదా శ్రీ భావిక్ పాండ్యా, మొబైల్: **88666 82937**,ఇ-మెయిల్ ని **maharashtra@c1india.com** సంప్రదించవచ్చును.
2. ఏదైనా అస్తి సంబంధిత విచారణ కోసం లేదా షెడ్యూల్ అస్తి యొక్క తనిఖీ కోసం, ఆసక్తిగల వ్యక్తులు సంబంధిత అధీకృత అధికారి-షకీల్ నిపాని (మొబైల్ 9167490977) ఇ-మెయిల్: **shakil.nipani@omkaraarc.com** లేదా పైన పేర్కొన్న చిరునామాలో పని దినాలలో కార్యాలయ పని వేళల్లో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8(6) & 9(1) మరియు 6(2) కింద విక్రయం కొరకు చట్టబద్ధ నోటీసు
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 మరియు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధన 8(6) & 9(1) కింద పై రుణఖాతాలోని రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)కు ముప్పై (30) రోజుల తప్పనిసరి నోటీసు కూడా. పైన తెలిపిన తేదీ మరియు సమయంలో బహిరంగ వేలం ద్వారా విక్రయం నిర్వహించుటకు సంబంధించి వారికి తెలియజేయునది ఏమనగా... ఆస్తులను విడిపించుకోవాలని వారు కోరుకున్నట్లయితే, పైన తెలిపిన మొత్తం బకాయిలను భవిష్యత్తు వడ్డీ మరియు అన్ని చార్జీలు మరియు ఖర్చులతో కలిపి విక్రయానికి ముందుగా ఏ సమయంలోనైనా చెల్లించవచ్చును. విఫలమైన పక్షంలో అధీకృతఅధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ అభీష్టం మేరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 8(5) కింద పేర్కొన్న ఏదైనా పద్ధతుల్లో అస్తి విక్రయించబడును.

సం/-అధీకృత అధికారి,
ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్.
(ఓంకార పీఎస్ 26/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దాని సామర్థ్యంతో వ్యవహరించునది)

తేదీ: ఫిబ్రవరి 24, 2024
ప్రదేశం: ముంబై